మహా పాదయాత్ర పోస్టర్‌ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మెదక్‌ ఎంపీ రఘునందన్‌రావు

పటాన్‌చెరు టౌన్‌: వీరశైవ లింగాయత్‌ సమాజం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విశ్వశాంతి కోసం పటాన్‌చెరు నుండి బొంతపల్లి వీర భద్రస్వామి ఆలయం వరకు చేపట్టనున్న మహా పాదయాత్ర పోస్టర్‌ను గురువారం మెదక్‌ ఎంపీ రఘునందన్‌ రావు ముత్తంగి రింగ్‌రోడ్డు సమీపంలో ఆవిష్కరించారు. వీరశైవ పాదయాత్ర కమిటీ అధ్యక్షుడు అశోక్‌, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌ రాజు మాట్లాడుతూ ... ఈనెల 25 తేదీ ఉదయం 8 గంటలకు పట్టణం లోని జేపీ కాలనీలోని ఉమామహేశ్వర ఆలయం నుండి 17వ పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు.ఆసక్తిగల భక్తులు పాద యాత్రలో పాల్గొనాలన్నారు. వీరశైవ లింగాయత్‌ సమాజం సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



శిబిరంలో పరీక్షలు చేస్తున్న డాక్టర్‌ తారక్‌

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీలో మసీదుబండ హోలిస్టిక్‌ హాస్పిటల్‌ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ను నిర్వహించారు. బీపీ, షుగర్‌, ఈసీజీ పరీక్షలు చేశారు.అవ సమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెటిం గ్‌ ఎగ్జిక్యూటివ్‌ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సుందరీకరణ పనులు ముమ్మరం



నాగార్జున సర్కిల్‌లో జరుగుతున్న ఫుట్‌పాత్‌ పనులు

బంజారాహిల్స్‌: ప్రధాన జంక్షన్లు, సెంట్రల్‌ మీడి యన్లు సుందరీకరణ పనులు వేగవంత మయ్యాయి. ఖైరతాబాద్‌ నియోజకవర్గ పరిధిలోని సోమాజిగూడ రాజీవ్‌గాం ధీ సర్కిల్‌లో ఇప్పటికే పనులు పూర్తి చేశారు. పంజగుట్ట ఫ్లైఓవర్‌, నాగార్జున సర్కిల్‌లోని ఫ్రీ లెఫ్ట్‌లు, ఫుట్‌పాత్‌లను రంగురంగుల టైల్స్‌తో తీర్చిదిద్దుతున్నారు. కేబీఆర్‌ పార్కు జంక్షన్‌లో ఇప్పటికే శబ్దాలయ స్టూడియో మలుపు వద్ద ఏర్పాటు చేసిన బొమ్మలు ఆకర్షణీయంగా ఉన్నాయి. కేబీఆర్‌ పార్కు చుట్టూ కూడా అవ కాశం ఉన్న ప్రతీచోట విభిన్న రకాల ఆకృతులను ఏర్పాటు చేస్తామని అధికారులు వెల్లడించారు.

సీపీఆర్‌పై అవగాహన

పటాన్‌చెరు టౌన్‌: ప్రాణాలను కాపాడే సీపీఆర్‌.. ప్రతి ఒక్కరు నేర్చు కోవాలని స్వచ్ఛంద సేవకులు ఖాదర్‌ మొహియుద్దీన్‌ అన్నారు.ప టాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో గురువారం సీపీఆర్‌పై అవగా హన కల్పించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...సీ పీఆర్‌ విధానంపై మహిళలు, విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.ఎ వరికైనా అకస్మాత్తుగా గుండెపోటు వస్తే సీపీఆర్‌ ఎలా చేయాలో వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, ఎల్ల కొండ మల్లారెడ్డి, బ్రహ్మం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



విద్యార్థి సుమంత్‌కు చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే గాంధీ

చందానగర్‌: కొండాపూర్‌ డివిజన్‌ పరిధిలోని ప్రేమ్‌నగర్‌ బి బ్లాక్‌కు చెందిన ఓ పేద విద్యార్థికి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమంత్‌ అనే పేద విద్యార్థి ఇంజనీరింగ్‌ కాలేజీ ఫీజు రూ.1,26,500ల చెక్కు రుపేణా చెల్లించామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో సుమంత్‌, తల్లి సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలి

శేరిలింగంపల్లి ఈఆర్‌ఓ, డిప్యూటీ కమిషనర్‌ రజనీకాంత్‌రెడ్డి

శేరిలింగంపల్లి: బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేక రించాలని శేరిలింగంపల్లి ఈఆర్‌ఓ, డిప్యూటీ కమిషనర్‌ రజనీకాం త్‌రెడ్డి ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి సర్కిల్‌ కార్యాల యంలో ఓటరు జాబితా స్పెషల్‌ సమ్మరీ రివిజన్‌ (ఎస్‌ఎస్‌ఆర్‌) 2025 బీఎల్‌ఓ సూపర్‌వైజర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రజనీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నుంచే బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్ళి ఫోన్‌ యాప్‌లో ఓటర్ల వివ రాలు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా ఓటరు జాబితా ప్రకారం ఓటర్లు అక్కడ ఉన్నారా, లేదా ఎక్కడికైనా షిఫ్ట్‌ అయ్యారా, పేరు నమోదులో తప్పులు ఉన్నా, ఓటరు మరణిస్తే కుటుంబ సభ్యులతో వివరాలు తీసుకొని వాటిని నమోదు చేయా లన్నారు. ఓటర్లు కూడ బీఎల్‌ఓలకు పూర్తి వివరాలు అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీలు ప్రేమ్‌కు మార్‌, శ్రవణ్‌ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఐ ఫోన్‌' బాక్స్‌ మాయం

చందానగర్‌ : 'ఐ ఫోన్‌' బాక్స్‌ మాయమైన సంఘటన చందాన గర్‌ పీఎస్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు...ఐ ఫోన్‌ ప్రధాన హబ్‌ నుంచి వివిధ సెల్‌ఫోన్‌ సెంటర్లకు కొరియర్‌ ద్వారా నాలుగు ఐ ఫోన్‌ బాక్సులు డెలివరీ బాయ్‌ ప్రశాంత్‌తో చందానగర్‌ పరిధిలోని సెల్‌ఫోన్‌ సెంటర్లకు అందజేయాలి. అయితే మూడు బాక్సులు డెలివరీ చేయగా, ఒక బాక్స్‌ అందజేయలేదని కంపెనీ హబ్‌ మేనేజర్‌ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని డెలివరీ బాయ్‌ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

చిత్రం.. సజీవ సాక్ష్యం

- ఆర్ట్‌ గ్యాలరీలో వరల్డ్‌ ఫొటోగ్రఫీ డే ఎగ్జిబిషన్‌
- ఉదయం 10.30 నుంచి సాయంత్రం 7గంటల వరకు అందుబాటులో..
- ఈనెల 25వ తేదీ వరకు కొనసాగింపు..







మాదాపూర్‌: చిత్రాలు సందేశాన్ని.. సమాచారంను సైతం అందిస్తాయి. ఇలాంటి చిత్ర ప్రద ర్శనలకు నెలవు మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్‌ ఆర్ట్‌గ్యాలరీ. ఇటీవల ఏర్పాటు చేసిన వరల్డ్‌ ఫొటోగ్రఫీ డే ఎగ్జిబిషన్‌ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈనెల 25వ తేదీ వరకు కొనసా గనున్న ఈ ఎగ్జిబిషన్‌లో 42 మంది ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు ఉన్నాయి. తెలంగాణ సం స్కృతి, సాంప్రదాయాలు, పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించే చిత్రాలు అద్భుతంగా ఉన్నాయని ప్రముఖులు కొనియాడారు. ప్రముఖ ఫొటోగ్రాఫర్‌లు మాట్లాడుతూ ఫొటోలు తీపి గుర్తులన్నారు. మరచిపోయిన సంఘటనలను సైతం గుర్తు చేస్తాయన్నారు. ఒక్క ఫొటో కోసం నెలల తరబడి ఎదురు చూస్తుంటామన్నారు. ఇలా అరుదైన చిత్రాలు ఎన్నటికీ గుర్తుం టాయని పేర్కొన్నారు. ఫొటోగ్రఫీపై ఆసక్తి ఉన్నవారే అద్భుతమైన చిత్రాలను తీస్తారన్నారు. నేర్చుకోవాలనుకునే వారికి తగిన మెళకువలు, ఫొటోతీసే విధానాలను నేర్పుతామన్నారు. ఫొటోల ద్వారా ఒక ప్రాంతం, గ్రామం, దేశం భౌతిక స్వరూపాలతో పాటు అక్కడ వాతావర ణం, సంస్కృతిని తెలుసుకోవచ్చన్నారు.







ఎగ్జిబిషన్‌లో ఆకట్టుకుంటున్న చిత్రాలు

స్పందన బాగుంది



కళాకారులు తమ చిత్రాలను ప్రద ర్శించుకోవడానికి చిత్రమయి స్టేట్‌ ఆర్ట్‌గ్యాలరీ అనువైనదన్నారు. నగరం నడిబొడ్డున ఉండడం, ఐటీ ప్రాంతం, సందర్శకులు ఎక్కువగా తిరిగే ప్రాంతం కావడంతో స్పందన బాగుంటుంది. కళాకారులు ఎవరైనా ఆర్ట్‌గ్యాలరీని బుక్‌ చేసుకోవచ్చు.

-ఆర్ట్‌ గ్యాలరీ డైరెక్టర్‌ డా.లక్ష్మి

రోడ్డు విస్తరణతో ట్రాఫిక్‌ సమస్య పరిష్కారం



తులసీవనం ఏరియాలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌ పరిధిలోని ఎల్లమ్మ చెరువు నుంచి తులసీవనం వరకు 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేప ట్టిన రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ గురువారం పరిశీలించారు. అదే విధంగా జలకన్య హోటల్‌ వద్ద 27 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు వేయనున్న ప్రాంతంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జీహె చ్‌యంసీ ఇంజనీరింగ్‌ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్‌ గౌడ్‌, ఏఈ శ్రావణి, వర్కు ఇన్‌స్పెక్టర్‌ రవికుమార్‌, కాంగ్రెస్‌ నాయకులు కాశీనాద్‌ యాదవ్‌, శివరాజ్‌ పాల్గొన్నారు.

'స్వదేశ్‌' హస్తకళా ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్‌: భారతీయ హస్త కళానైపు ణ్యాన్ని ప్రోత్సహించేందుకు స్వదేశ్‌ సంస్థ అం తర్జాతీయ వస్త్ర తయారీదారులు ఫాల్గుణి షేన్‌ పీకాక్‌తో కలిసి గురువారం ప్రత్యేక ప్రదర్శనను ప్రారంభించింది. జూబ్లీహిల్స్‌ రోడ్డు నంబ ర్‌–36లోని స్వదేశ్‌ ఫ్లాగ్‌షిప్‌ స్టోర్‌లో జరిగిన ఈ ప్రదర్శనలో ఫ్యాషన్‌ డిజైన్‌తో కూడిన కాంజీ వరం సిల్క్స్‌, చికన్‌కర్‌, ఎంబ్రాయిడరీ, బెనా రసి బ్రొకేడ్స్‌ వంటి ఐకానిక్‌ భారతీయ హస్త కళా ఉత్పత్తులు కొలువుదీరాయని నిర్వా హకులు తెలిపారు. ఫాల్గుణి షేన్‌ పీకాక్‌ సహ వ్యవస్థాపకుడు షేన్‌ పీకాక్‌ మాట్లాడుతూ ఫ్యాషన్‌లో కొత్త కోణాలను అన్వేషించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. స్వదేశ్‌తో కలిసి భార తీయ హస్తకళా ఉత్పత్తులను ప్రోత్సహించడం లో ముందుంటామన్నారు.

మహనీయుల జాతరను విజయవంతం చేయాలి

రాయదుర్గం: బీసీల మహానేత బీపీ మండల్‌ జయంతిని పురస్కరించుకొని జరిగే మహనీ యుల జాతరను విజయవంతం చేయాలని సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్‌ ప్రొఫెసర్‌ ప్రభంజన్‌యాదవ్‌ కోరారు. ఏఐఓబీసీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌ మహనీయుల జాతర పోస్టర్‌, కరపత్రంను గురువారం సాయం త్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన రవీంద్రభా రతిలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. బహుజన రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని, సామాజిక న్యాయం కోసం పోరా డాలన్నారు. కార్యక్రమంలో ఏఐఓబీసీఎస్‌ఏ, సామాజిక న్యాయ జేఏసీ నాయకులు వసుమతి యాదవ్‌, రాకేష్‌,దత్త, ప్రవీణ్‌, లక్ష్మణ్‌, సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌సీయూ ప్రధానగేటు సమీపంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

26న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పంజగుట్ట: మాధవసేవ ఫౌండేషన్‌ ఆధ్వ ర్యంలో ఈ నెల 26వ తేదీన నెక్లెస్‌రోడ్డులోని జలవిహార్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్‌ అధ్య క్షురాలు కాకర్ల రాధ తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేడుకల పోస్టర్‌ను రుద్రమదేవి సెల్ఫ్‌ డిఫెన్స్‌ అకా డమీ నిర్వాహకురాలు నర్ర లక్ష్మి, అనిల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులను కాపాడేందుకు మొక్కలను పెం చే పవిత్ర కార్యక్రమం, కనుమరుగవుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలు రక్షించేం దుకు, హిందూత్వం ఒక మతం కాదు జీవన విధానం అని చాటి చెప్పేందుకు ఈ వేడు కలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గం టల వరకు నిర్విరామంగా కార్యక్రమం కొన సాగుతుందని, భక్తులకు అన్నప్రసాదం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో వెంకటేష్‌, మోహన్‌, రోహన్‌, స్నేహ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

పటాన్‌చెరు టౌన్‌: డబ్బు డిపాజిట్‌ చేసేం దుకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్‌ఐ కుర్షిత్‌ అలీ కథనం ప్రకారం... పటాన్‌చెరు శివారులోని ఏపీఆర్‌కు చెందిన పరమేశ్వ రరావు (62) ఈనెల 21 తేదీన బ్యాం కులో నగదు డిపాజిట్‌ చేసేందుకు వెళ్తు న్నానని, ఇంట్లో చెప్పి ఎస్‌బీఐ ఆర్సీపురానికి వెళ్లి ,తిరిగి రాలేదు.దీంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారి వద్ద, స్థానికంగా వెతికిన ఆచూకీ లభించలేదు. తండ్రి అదృశ్యంపై కుమారుడు నానిబా బు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో యువకుడు ..



వికాస్‌కుమార్‌ (ఫైల్‌)

మియాపూర్‌: పనికి వెళ్తు న్నానని చెప్పి వెళ్లిన యువ కుడు తిరిగి ఇం టికి రాని సం ఘటన మియా పూర్‌ పోలీస్‌ స్టేషన్‌లో చోటుచేసుకుంది. మియాపూర్‌ పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్‌ న్యూ హాఫీజ్‌పేటలోని మార్తాండనగర్‌కు చెందిన వికాస్‌కుమార్‌ (25) సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తు న్నాడు. ఈ నెల 10వ తేదీ పనికి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువుల ఇళ్లల్లో విచారిం చినా ఫలితం లేకపోవడంతో భార్య రీనా కుమారి బుధవారం మియాపూర్‌ పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

బీఆర్‌ఎస్‌ నాయకులు



నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్‌ శ్రేణులు

పటాన్‌చెరు: రైతు రుణమాఫీ అమల్లో కాంగ్రెస్‌ పార్టీ విఫలమైందంటూ బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్‌ఎస్‌ నియోజకవర్గ స్థాయి ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలో పార్టీ జిల్లా నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన అంబేడ్కర్‌ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజే శారు.ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌ నాయకులు మాట్లాడుతూ.. సీఎం రైతులకు ఇచ్చిన హామీ 2 లక్షల రుణమాఫీ చేయటంలో విఫలమ య్యారని విమర్శించారు. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందన్నారు. సీఎం రేవం త్‌రెడ్డి మాటల గారడీతో ప్రభుత్వాన్ని నడుపు తున్నారని మండిపడ్డారు. మోసపూరిత హామీ లతో ప్రభుత్వం అధికారంలోకి వచ్చింద న్నారు. పరిశ్రమలకు, రైతులకు 24 గంటల విద్యుత్తును అందించిన ఘనత మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కరెంటు ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం నిరంకుశ పాలన గడపగడపకు వెళ్లి ఎండగడ తామని తెలిపారు.ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు ప్రజల పక్షాన బీఆర్‌ఎస్‌ పార్టీ పోరా టం చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పటా న్‌చెరు కార్పొరేటర్‌ మెట్టుకుమార్‌ యాదవ్‌, సింధు ఆదర్శ్‌ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటీసీ బాల్‌రెడ్డి, సోమిరెడ్డి, సీనియర్‌ నాయకులు వెం కటేశంగౌడ్‌, గుమ్మడిదల రైతు సంఘం అధ్య క్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షం కురిసినా..





వర్షం పడితే నల్లగండ్ల సిటిజన్‌ ఆస్పత్రి ముందున్న ప్రధానరోడ్డులో మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి ..

- రోడ్డుపై నిలుస్తున్న వరదనీరు
- ఇదీ నల్లగండ్ల–గోపన్‌పల్లి ప్రధాన రోడ్డు
- ఇబ్బందిపడుతున్న వాహనదారులు, పాదచారులు

శేరిలింగంపల్లి: చిన్నపాటి వర్షం పడినా రోడ్డుపై వరద నీరు నిలిచిపోతోంది. ఈ వరదనీటిని పంపే మార్గం లేకపోవడంతో నానా ఇబ్బం దులు పడాల్సిన దుస్థితి నెలకొంది. అధికా రులు ఈ సమస్యను పరిష్కరించడంపై దృష్టి పెట్టడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. నల్లగండ్ల సిటిజన్‌ ఆస్పత్రి ముందున్న ప్రధాన రోడ్డులో చిన్న పాటి వర్షం పడ్డా రోడ్డు సగం వరకు నీరు నిలిచిపోతోంది. రెండు మూడు రోజుల వరకు ఇదే పరిస్థితి. కాగా రోడ్డు విస్త రణలో ఒకవైపు కేంద్ర ప్రభుత్వ సంస్థ ప్రహ రీగోడ ఉండడం, మరోవైపు నిర్మాణాలు జర గడంతో వరద నీరు ఎటూ వెళ్లలేని పరిస్థితి. గతంలో రోడ్డు పక్కన ఖాళీస్థలాలు ఉండడంతో నీరంతా అక్కడ చేరిపోయేది.

రోడ్డుకు ఇరువైపులా వరదనీటి కాలువల ఏర్పాటు చేయాలి

నల్లగండ్ల–గోపన్‌పల్లి ప్రధాన రోడ్డును విస్తరిం చిన తర్వాత బీటీ రోడ్డు వేసి డివైడర్‌ను ఏర్పాటు చేశారు. కానీ వరదనీటి కాలువలు నిర్మించకపో వడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.ఇ ప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు ఇరువైపులా వరదనీటి కాలువలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇజ్జత్‌నగర్‌ ప్రధానరోడ్డులో..

గచ్చిబౌలి: ప్రధాన రోడ్డుపై మురుగు పారుతోం ది. పరిసరాలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. మాదాపూర్‌ ఐటీ కారిడార్‌ చెంతనే ఉండే ఇజ్జత్‌న గర్‌ ప్రధాన రోడ్డులో ఈ పరిస్థితి నెలకొంది. నడి రోడ్డుపై మ్యాన్‌హోల్‌ పొంగిపొర్లుతోంది. అధికా రులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాం డ్‌ చేస్తున్నారు.



సెల్లార్‌ నీటిని రోడ్లపైకి పంపింగ్‌ చేస్తే కఠిన చర్యలు

- ప్రైవేట్‌ ట్యాకర్లు అందుబాటులో ఉంటాయి.. వినియోగించుకోవచ్చు
- జలమండలి తట్టికాన సెక్షన్‌ మేనేజర్‌ రాంబాబు



సాగర్‌సొసైటీలోని ఓ భవనం సెల్లార్‌లో మోటార్‌ను తొలగిస్తున్న జలమండలి సిబ్బంది

బంజారాహిల్స్‌: సెల్లార్లలో చేరిన వర్షపు నీటిని రోడ్ల మీదకు పంపింగ్‌ చేయవద్దని అలాగే మురుగు నీటి కాల్వల్లోకి పంపింగ్‌ చేయవద్దని జలమండలి తట్టికాన సెక్షన్‌ మేనేజర్‌ రాంబా బు సూచించారు. నిలిచిన వరదనీటిని తరలిం చేందుకు ప్రైవేట్‌ ట్యాకర్లు అందుబాటులో ఉం టాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. భారీ మోటార్లు పెట్టి పంపింగ్‌ చేయడం వల్ల వరద నీటి కాల్వలు, మ్యాన్‌హోళ్ళు ఓవర్‌ ఫ్లో అయి కాలనీలు, బస్తీల్లో మురుగు సమస్య తీవ్రమవుతున్నదని అన్నారు. గురువారం బం జారాహిల్స్‌ రోడ్‌ నెం. 2లోని ఓ ప్రముఖ ఆస్పత్రితో పాటు రెండు భారీ భవంతుల వారు వరద నీటిని మురుగు నీటి కాల్వల్లోకి పంపింగ్‌ చేస్తున్న విషయాన్ని తెలుసుకొని వాటిని నిలుపుదల చేయించి వారికి నోటీసులు ఇచ్చారు. మరోసారి వరద నీటిని పంపింగ్‌ చేస్తే కఠిన చర్యలు తప్పవని, సీవరేజి లైన్‌తో పాటు మంచినీటి లైన్‌ను నిలిపివేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా తట్టికాన సెక్షన్‌ పరిధిలో ఇప్పటి వరకు ఆరు భవనాల యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

బస్‌ షెల్టర్లు లేక ఎండలో..

- ఆధునికీకరణ పేరిట ఉన్న షెల్టర్‌ తొలగింపు
- పునర్నిర్మాణంలో జాప్యం
- బస్సు కోసం రోడ్డుపైనే ప్రయాణికుల ఎదురుచూపులు



మోతీనగర్‌ ప్రధాన చౌరస్తాలో బస్సు కోసం ఎండలో వేచి ఉన్న ప్రయాణికులు



మోతీనగర్‌: బస్‌షెల్టర్‌ లేకపోవటంతో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి వణుకుతూ ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకుం టున్నారు. మూసాపేట డివిజన్‌ మోతీనగర్‌, కబీ ర్‌నగర్‌లలో గతంలో బస్‌షెల్టర్లు ఉండేవి. కొత్త బస్‌ షెల్టర్లు నిర్మించడానికి గత పాలకులు భూమి పూజ సైతం చేశారు. ప్రధాన రోడ్డులో గతంలో ఉన్న స్థానంలోనే షెల్టర్‌ నిర్మించాలని ఆర్టీసీ కూకట్‌పల్లి డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. అక్కడ బస్‌ షెల్టర్‌ ఏర్పాటు చేస్తే వ్యాపా రులకు అడ్డు వస్తుందని అభ్యంతరాలు తెలప డంతో ఏర్పాట్లను విరమించుకున్నారు. కబీర్‌న గర్‌ బస్టాప్‌లో ఉన్న బస్సు షెల్టర్‌ను వాటర్‌ ఏటీ ఎం ఏర్పాటుతో దాన్ని తొలగించారు. నిత్యం బోరబండ నుంచి వందలాది మంది నగరంలోని పలు ప్రాంతాలకు రాకపోకలు కొనసాగిస్తుం టారు. నగరంలోని వివిధ ప్రాంతాలకే కాకుండా జిల్లా వాసులు కూడా రాకపోకలు కొనసాగిస్తుం టారు. వాహనాలు వేగంగా రావడంతో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు ప్రమాదాల బారిన పడ్డారు. గతంలో బస్‌ షెల్టర్‌ నిర్మాణం కోసం ఓ సీనియర్‌ సిటిజన్‌ ఆత్మహత్యాయత్నా నికి సైతం పాల్పడ్డాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందిం చి మోతీనగర్‌ ,కబీర్‌నగర్‌లలో షెల్టర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.